# పేదల వైద్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్

- ఎమ్మెల్యే ఏలూరి కృషితో రూ.6 లక్షల ఎల్ఓసి లు మంజూరు
- ముగ్గురికి అత్యవసర వైద్యానికి ఎమ్మెల్యే సిఫార్స్
- ఒకేరోజు మూడు ఎల్ఓసిలను మంజూరు చేసిన ప్రభుత్వం



**ఇంకొల్లు పెన్ పవర్, ఆగష్టు 08**

పేదల అత్యవసర కార్పొరేట్ వైద్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసాగా నిలుస్తుందని, ఆపదలో పేదల ప్రాణాలు కాపాడేందుకు ఎంతగానో సీఎంఆర్ ఉపకరిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి సిఫార్సు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ అత్యవసర ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి సైతం సీఎంఆర్ఎఫ్ ద్వారా లక్షల రూపాయలు వైద్యం అందించి ప్రాణాలకు భరోసాగా నిలుస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ అమలవుతున్న ప్రభుత్వానికి ఎంతో భారమైనప్పటికీ , పేదలకు కార్పొరేట్ వైద్య సేవలతో అత్యవసర చికిత్స అందించేందుకు సీఎంఆర్ఎఫ్(ఎల్ వో సి లు) లెటర్ ఆఫ్ క్రెడిట్ ప్రాణాలకు అండగా నిలిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో సీఎంఓ (సీఎంఆర్ఎఫ్ ) విభాగం పనితీరు అద్భుతంగా ఉందన్నారు. ముగ్గురు అత్యవసర వైద్యానికి తాను సిఫార్సు చేయడంతో తక్షణమే స్పందించి గంటల వ్యవధి లోనే ఎల్ఓసిలు (లెటర్ ఆఫ్ క్రెడిట్) అందించి ప్రాణాలు కాపాడరన్నారు. పర్చూరు మండలం గోరంట్లవారిపాలెం కు చెందిన తొండెపు పార్వతమ్మ అనారోగ్యంతో పరిస్థితి సీరియస్ గా ఉండడంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఏలూరి ఆశ్రయించారు. ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాలతో క్యాంపు కార్యాలయ ప్రతినిధులు సీఎంఓను సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధి రెండు లక్షల ఎల్ఓసిని మంజూరు చేశారు. అలాగే యద్దనపూడి మండలం జాగర్లమూడి కు చెందిన మొరస తిరుపతి రాయుడు బైపాస్ సర్జరీ నిమిత్తం ఎమ్మెల్యే ఏలూరిని కలవగా తక్షణమే ఆగ మేఘాల మీద ఎల్ వో సి అందించేలా చర్యలు తీసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ2 లక్షలు ఎల్ఓసి మంజూరైంది. మార్టూరు మండలం దేగరమూడికి చెందిన చిన్నారి తల్లి (గాయత్రి దాసరి) అత్యవసర వైద్య నిమిత్తం ఎమ్మెల్యే ఏలూరిని ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి సీఎంఆర్ఎఫ్ నుంచి 2 లక్షలు మంజూరు చేయించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాలతో ఆయా ఎల్ఓసిలనుగోరంట్లవారిపాలెం నాయకులు శీను శ్రీనివాసరావు, నేహామయ్య, అన్వేష్, శ్రీనివాసరావు, క్యాంపు కార్యాలయ ప్రతినిధులు కొమ్మినేని వెంకట్, అఖిల్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తక్షణమే స్పందించి వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసిలు అందజేసిన ఎమ్మెల్యే ఏలూరి సేవకు రుణపడి ఉంటామన్నారు.

పెన్ పవర్
ప్రకాశం

# నకిలీ వార్తలు.. తప్పుడు సమాచారాల నివారణపై మాగుంట ప్రశ్న

34

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 08**

ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ తనిఖీ యూనిట్ల సమాచారంతో ఇంటర్నెట్ లో నకిలీ వార్తలు, తప్పుడు సమాచారాలు ఇచ్చే అన్ని ప్రసార మాధ్యమాలు, నిర్వహిస్తున్న కంపెనీలు - వ్యక్తుల గుర్తింపు, వసూలుచేసిన మొత్తం, ప్రైవేటు తనిఖీ యూనిట్ల వాడకం గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయక మంత్రి డా. యల్. మురుగన్ సమాదానమిస్తూ తప్పుడు సమాచార వెబ్ సైట్ల వలన సామాజిక నిర్మాణం దెబ్బతినే అవకాశం వున్నదని, దేశ సార్వభౌమాధికారం, రక్షణ, సమగ్రత, రాష్ట్ర మరియు ప్రజా శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని అలాంటి వెబ్ సైట్లను అడ్డుకోడానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000 ను ప్రభుత్వం జారీచేసిందని తెలిపారు. కేంద్రానికి సంబంధించి వచ్చే నకిలీ వార్తలను అడ్డుకోడానికి కేంద్ర సమాచార, ప్రసార శాఖ వాస్తవ తనిఖీ యూనిటును 2019 నెలకోల్పిందని, నకిలీ వార్తల యదార్ధతను యూనిటు పరిశీలించి, యదార్థాన్ని తన సామాజిక మాధ్యమ వేదికలలో ఉంచుతుందని తెలిపారు. యదార్ధ సేకరణకు ప్రైవేటు తనిఖీ యూనిట్లను ప్రభుత్వం ఏర్పాటుచేయలేదని, తప్పుడు సమాచారాల పరిష్కరణకు ఇతర చట్టపర నిభందనలు ఏర్పాటు చేసిందని తెలిపారు. వార్తా పత్రికలు, టెలివిజన్, డిజిటల్ మాధ్యమాలు జర్నలిస్టిక్ ప్రవర్తన నిభందనలకు, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, కేబుల్ టెలివిషన్ నెట్ వర్క్ రెగ్గులేషన్ చట్టం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూల్స్ క్రింద రూపొందించిన నిభందనలకు తప్పక కట్టుబడివుండాలని, నిభందనలను అతిక్రమించిన వాటిపై విచారణ జరిపి తగు చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.



# పట్టణంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల










**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ ఆగష్టు 8**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి శుక్రవారం పట్టణంలోని పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పట్టణంలో పెదనాగులవరం రోడ్ లోని 37 లక్షలతో చేపట్టిన కొచ్చర్లకోట కాలువ పూడికతీత పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పెద్ద నాగులవరం రోడ్ లోని బాలికల ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో మాట్లాడారు. స్కూల్ స్టాఫ్ కొన్ని ప్రతిపాదనలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మార్కాపురం పట్టణంలోని శుభం ఫంక్షన్ హాల్ లో జరిగిన మార్కాపురం పట్టణ మాస్టర్ ప్లాన్ పై మేధావులు, అధికారులు, పుర ప్రముఖులతో చర్చించారు. ఈ సమావేశంలో అధికారులు పవరు పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వచ్చే 20 ఏళ్లలో మార్కాపురం పట్టణం ఏరకంగా ఉండబోతుందో అందరికీ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 2002 సంవత్సరంలో మాస్టర్ ప్లాన్ తయారు చేశారని అనంతరం తిరిగి 23 సంవత్సరాలు తర్వాత ఇప్పుడు మార్కాపురం మాస్టర్ ప్లాన్ పై సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. ఎవరికైనా మాస్టర్ ప్లాన్ పై అభ్యంతరాలు ఉంటే అధికారులకు అర్జీల రూపంలో అందజేయవచ్చని అన్నారు.

# వరలక్ష్మి వ్రతం... ఉప్పొంగిన భక్తి పారవశ్యం





**మార్కాపురం ఆర్ సి ఇన్చార్జ్ పెన్ పవర్ ఆగష్టు 8**

శ్రావణ శుక్రవారం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు భక్తి పారవశ్యంతో మునిగితేలారు. ఆలయాలలో అమ్మ వాళ్లకి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఉదయం నుంచే దైవదర్శనాలతో ఆలయాలన్ని భక్తులతో నిండిపోయాయి. వరలక్ష్మి వ్రతం సందర్భంగా మహిళలు ఒక్కరిని ఒకరు తాంబూలాలు ఇచ్చి పుచ్చుకున్నారు. చెన్నకేశవ స్వామి ఆలయం, మార్కాపురం గ్రామ దేవత శ్రీ అల్లూరి పోలేరమ్మ ఆలయం, జగదాంబ అమ్మవారి ఆలయం తదితర ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతం రోజున భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తే కోరుకున్న కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



# సీఎంను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు పెన్ పవర్, ఆగష్టు 8**

ఉండవల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై చర్చించి, వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కందుకూరుకు ఉత్తర బైపాస్ రోడ్డు నిర్మాణం, గతంలో సీఎం కందుకూరు పర్యటన సందర్భంగా మున్సిపాలిటీకి కేటాయించిన 50 కోట్ల నిధులు మరియు వాటి అభివృద్ధి పనుల గురించి, గుడ్లూరు మండలం చినలాటరిపి వద్ద హార్టికల్చర్ కాలేజీకి శాశ్వత భవనాల కోసం నిధులు మంజూరు, వలేటివారిపాలెం నుంచి లింగసముద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని నాగేశ్వరరావు విన్నవించారు. ముఖ్యమంత్రి స్పందించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చినట్లు నాగేశ్వరావు తెలిపారు.



## వివాహ వేడుకలో..
# కదిరి పార్థసారథి



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 8**

కోవిలంపాడు గ్రామానికి చెందిన దొనపాటి మోహన్ రెడ్డి గారి కుమారుని వివాహం సందర్భంగా గురువారం రాత్రి కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్ధసారథి నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేశవ రెడ్డి, మాజీ ఎంపిటిసి కాశిరెడ్డి, టి బాబురావు,నున్నా నారాయణ, కాశయ్య, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మూలకు చేరిన చెత్త రిక్షా



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 8**

మండలం లోని కోవిలంపాడు పంచాయతీ పరిధిలో గల శీలంవారిపల్లి గ్రామం లోని ఇండ్ల నుండి చెత్త సేకరణకు గతం లో ప్రభుత్వం రిక్షా ను కేటాయించింది. కానీ ప్రస్తుతం రిక్షా రిపేర్ ఉన్నందువల్లన మూలకు చేరి రోడ్డు పక్కన శిథిలమై దర్శనమిస్తుంది రిపేరు చేయించుటకు ఎవరు ముందుకు రాకపోవడంతో నిరుపయోగముగా ఉండటంతో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు రిక్షాకు సంబంధించిన సామాన్లు ఎత్తుకెళ్లారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రిక్షాను రిపేర్ చేయించాలని పలువురు గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# బెల్టు షాపుపై దాడి
## మహిళ అరెస్టు
## మద్యం బాటిళ్లు స్వాధీనం



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 8**

పొదిలి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కొనకనమిట్ల మండలం చిన్నారి కట్ల గ్రామంలోని బెల్టు షాపుపై దాడి జరిపి అక్రమంగా మద్య విక్రయాలు జరుపుతున్న ఒక మహిళను అరెస్టు చేయడం జరిగిందని పొదిలి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి అరుణకుమారి చెప్పారు. శుక్రవారం నాడు ఆమె మాట్లాడుతూ చిన్నారి కట్ల గ్రామంలో అక్రమంగా మద్య విక్రయాలు జరుగుతున్నాయని సమాచారంతో దాడి జరిపి, మద్య విగ్రహాలు జరుపుతున్న ఒక మహిళను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే ఆమె వద్ద నుండి 35 క్వార్టర్ల మద్యం సీసాలను కూడా స్వాధీనపరుచుకున్నామని ఎక్సైజ్ సీఐ అరుణకుమారి చెప్పారు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని, నిందితు రాలును స్థానిక కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ అరుణకుమారి తెలిపారు.

# ఉత్సాహంగా తేరాతేజీ గరిక తొక్కుడు పండుగ.
## ఆనందోత్సవాల మధ్య నూతన వధూవరులు.
## కంభం చెరువు పై పోటెత్తిన ముస్లిం సోదరులు.







**పెన్ పవర్, కంభం ఆగస్టు 8:**

ఉత్సాహంగా ఆనందో త్సవల మధ్య తేరాతేజీ గరిక తొక్కుడు పండుగను ముస్లింలు జరుపుకున్నారు. కంభం చెరువు కట్టపై శుక్రవారం మొహరం పండుగ అనంతరం వచ్చే గరిక తొక్కుడు పండుగను ముస్లిం కుటుంబాలు తరలివచ్చి ప్రశాంతంగా జరుపుకొన్నారు. సంప్రదాయ రీతిలో ముస్లిం సోదరులు నూతన వధూవరులు తమ పెళ్లినాటి దండలు నీళ్లలో వదిలి మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం కంభం చెరువు కట్టపై ముస్లిం సోదరులతో పోటెత్తడంతో సందడి వాతావరణం నెలకొన్నది. కంభం పట్టణంతోపాటు ఇతర ప్రాంతాల నుండి అనేకమంది తల్లి రావడం జరిగింది. మధ్యాహ్నం సమయంలో సరదాగా అక్కడే భోజనాలు కూడా చేస్తారు. ఇతర ప్రాంతాల నుండి వాహనాల ద్వారా అనేకమంది ముస్లింలు తరలి రావడం జరిగింది. అటు వ్యాపార సంస్థలు మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు 3 నుండి 4 వేల మంది వచ్చిఉంటారని అంచనా వేస్తున్నారు. అక్కడే ఉన్న దీనావళి షా దర్గా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.పిల్లలనుండి పెద్దల వరకు చెరువు వద్దకు వెళ్లేందుకు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించారు.



# సిపిఐ బస్ జాతను జయప్రదం చేయండి

**పుల్లల చెరువు పెన్ పవర్ ఆగస్ట్ 8**



28వ రాష్ట్ర మహాసభలను పురస్క రించుకొని ఈనెల 9 తేదీ వై పాలెం నియోజకవర్గంలో జరుగు బస్ జాతను జయప్రదం చేయాలనీ సీపీఐ మండల కార్యదర్శి గురునాథం పిలుపునిచ్చారు. శు క్రవారం ప్రకటనలో తెలియజేశారు.సీపీఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ఈనెల 20 నుండి రాష్ట్ర మహా సభలను ఏర్పాటు చేయడం జరిగింది.అందులో భాగంగా జిల్లా ప్రజలను చైతన్యం చేసేందుకు బస్సు జాత ఏర్పాటు చేయడం జరిగింది.ఈజాత యర్రగొండపాలెం నియోజకవర్గం లోని పెద్దరవీడు నుండి మొదలై దోర్నాల ఎర్రగొండపాలెం పుల్లలచెరువు త్రిపురాంతకంలో మొగుస్తుంది. ఈ జాతలో కళాజాతకం బృందం ద్వారా అవగాహన కల్పిస్తూ నియోజకవర్గంలో విస్తృత ప్రచారం జరుగుతుంది.ఈ జాతలో సీపీఐ నాయకులు,కార్యకర్తలు,అభిమా నులు,సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.రాష్ట్ర మహా సభలలో జిల్లా అభివృద్ధికి అవసరమైన పలు అంశాలపై చర్చించటం జరుగుతుంది. జిల్లాకు సంబందించిన వెలుగొండ ప్రాజెక్టు కు 4 వేల కోట్లు నిధులు కేటాయించి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా సాగు, తాగు నీరు అందించాలన్నారు. దొనకొండను పారిశ్రామిక కేంద్రంగా ఏర్పాటు చేయాలన్నారు. మార్కాపురంను నూతన జిల్లాగా చేసి పచ్చిమ ప్రకాశం అభివృద్ధికి సహకరించాలని కోరారు.పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ద్వారా చిన్న కండ్లేరు వరకు టి5 కాలువకు నిధులు కేటాయించి పనులు చేపట్టాలని,ముటుకుల సమ్మె స్టోరేజ్ నుండి అన్ని గ్రామాలకు నీరు అందేలా చర్యలు చేపట్టాలని,పుల్లలచెరువు మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలని,మండల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు కొరత భర్తీ చేయాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టేలా చర్యలు తీసుకోవడానికి పలు అభివృద్ధి కార్యక్రమాలపై తీర్మానం చేయడం జరుగుతుంది అన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు
### ఎస్సై వెంకటేశ్వర నాయక్



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 8**

మండలం లోని వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేశ్వర నాయక్ తెలిపారు. శుక్రవారం జరిగిన స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ఈ చర్యలపై శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల భద్రతకే ఈ చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించి బాధ్యతా యుతంగా ప్రవర్తించాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడిపినట్టు ధృవమైన వారికి జరిమానా విధించడంతో పాటు, అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడం ప్రతి పౌరుడి బాధ్యతని ఎస్సై వెంకటేశ్వర నాయక్ అన్నారు.

## మరమ్మత్తుల కారణంగా నేడు విద్యుత్‌కు అంతరాయం
### ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు.

**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 08**

ప్రతినెల రెండవ శనివారము విద్యుత్ ఉప్పకేంద్రములు మరియు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ల దగ్గర సాదరణ మెయింటెనెన్స్ కార్యక్రమం జరుగునని, దీనిలో భాగంగా రేపు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగునని ఇంచార్జ్ ఏఈ మధుబాబు శుక్రవారం తెలిపారు. దీని కారణంగా గుడ్లూరు సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలు (గుడ్లూరు, కొత్తపేట, బసిరెడ్డిపాలెం, చెంచురెడ్డిపాలెం, గుళ్లపాలెం, మొగుళ్ళూరు) లకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడునన్నారు. కావున ఈ అసౌకర్యమునకు విద్యుత్ వినియోగదారులందరూ అర్ధంచేసుకొని, విద్యుత్ సిబ్బందితో సహకరించగలరని ఏఈ మధుబాబు తెలియజేశారు.



## వెండితెరపై చెరగని సంతకం
# మోదుకూరి జాన్సన్
### - ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 08**




కులాల ఆధిపత్యంతో నిండి ఉన్న సినీ రంగంలో అట్టడుగు వర్గాల నుంచి వచ్చిన మోదుకూరి జాన్సన్ తనకంటూ ఒక ముద్ర వేశారని, మంచి నాటకాలకు సినిమాలకు మాటల, పాటల రచయితగా అగ్ని కవిగా పేరు పొందారని ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు అన్నారు. సినీ అభ్యుదయ రచయిత, అగ్ని కవి, మోదుకూరి జాన్సన్ 89వ జయంతి కార్యక్రమం శుక్రవారం ఒంగోలులోని మంచి పుస్తకం షాపు దగ్గర ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగినది. ముందుగా జాన్సన్ చిత్ర పటానికి ప్రజాసంఘాల నాయకులు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ముఖ్య వక్త సోషల్ డెమొక్రటిక్ ఫోరం కన్వీనర్ రచయిత కత్తి కళ్యాణ్ మాట్లాడుతూ అంటరానితనం ఆటుపోట్లను ఎదుర్కొని న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించి నాటక రంగంలోకి ముందుగా ప్రవేశించారన్నారు. ముఖ్యంగా నటనాలయం నాటకం ఆంధ్ర రాష్ట్రంలో ఒక ఊపు ఊపిందన్నారు. కరుణామయుడు సినిమాకు మాటలు, ఈనాటికీ గుర్తుండే కదిలింది కరుణ రథం, సాగింది క్షమా యుగం పాట గుర్తుండిపోతుందన్నారు. మరో ప్రపంచం దేవాలయం హృదయాలయం సిలువ రథం నాటకాలు, పాడి పంటలు లాంటి 100 పైగా సూపర్ హిట్ సినిమాలకు సంభాషణలు మాటా పాటలు రాసిన అభ్యుదయ రచయితని అన్నారు. ఆయన స్ఫూర్తిని నేటి రచయితలు కళాకారులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రెడ్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, రంగ భూమి కళాకారుల సమాఖ్య నాయకులు బాబు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, ఐఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, ఏఐపిఎస్పి జిల్లా అధ్యక్షులు టి వెంకట స్వామి, అభ్యుదయ రచయిత రెబ్బవరపు ఉదయ్, సర్పంచుల సంఘం మాజీ నాయకులు వీరభద్రాచారి, మాదిగ హక్కుల సంఘం నాయకులు ధనరాజు పల్లి ఆంజనేయులు, కార్మిక నాయకులు వి. శివరావు, ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఏఎల్ ప్రసాద్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఒంగోలు రైల్వే స్టేషన్‌లో పోలీసుల విస్తృత తనిఖీలు

## గంజాయి, మాదకద్రవ్యాలపై పోలీసుల కఠిన చర్యలు









**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 08**

గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా రాష్ట్రంలో చేపట్టిన చర్యల్లో భాగంగా, ప్రకాశం జిల్లా పోలీసులు ఒంగోలు రైల్వే స్టేషన్‌లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, ఆర్పీఎఫ్, జీఆర్పీ, సిబ్బంది, మాదకద్రవ్యాలను గుర్తించే డాగ్ స్క్వాడ్ తో కలిసి ఈ తనిఖీలు జరిగాయి. తనిఖీల్లో భాగంగా పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులు, ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో పూరి ఎక్స్‌ప్రెస్ లో మూడు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు అనుమానితుల వ్యక్తులను అదుపులోకి తీసుకొని తదుపరి దర్యాప్తు నిమిత్తం జి ఆర్ పి పోలీసులకు అప్పగించారు. ఆంధ్రప్రదేశ్‌ను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం ముఖ్య ఉద్దేశం గా, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. గంజాయి మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266 కు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు ఆంజనేయులు, శ్రీకాంత్, మధుసూదన్ రావు, చెంచయ్య, ఆర్పీఎఫ్, జీఆర్పీ అధికారులు, ఈగిల్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన.. కదిరి పార్థసారథి



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 8**

జంగంవారిపల్లి గ్రామానికి చెందిన గెనుపుల శ్రీనివాసులు రెడ్డి గారి కుమారుడు మహేష్ రెడ్డి వివాహ వేడుక గురువారం రాత్రి జరిగింది. ఈ వివాహ వేడుక లో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ- కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, జిల్లెళ్ళ బ్రదర్స్, గొను నారాయణ రెడ్డి, మాజీ ఎంపిటిసి మూరం కాశిరెడ్డి, తీకెనం బాబురావు, నున్నా నారాయణ,రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయిబాబా మందిరంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 08**

ఒంగోలు మంగమూరు రోడ్డు గాంధీ నగర్ లోని భగవాన్ శ్రీ సత్య సాయిబాబా మందిరంలో శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కోడెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక మహిళలు సాయి కుటుంబ సభ్యులతో సామూహిక వరలక్ష్మీ వ్రతములు వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా కన్వీనర్ కోడెల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక మహిళ భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత పూజలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు సత్యసాయిబాబా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 5మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

### రూ:84300/- నగదు స్వాధీనం



**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 08**

పేకాట శిభిరంపై దాడి చేసి 5గురు పేకాటరాయుళ్లను స్థానిక పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలోని చేవూరు గ్రామ చెరువు సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో , స్పందించిన పోలీసులు స్థానిక ఎస్సై వి.వెంకట్రావు మరియు పోలీస్ సిబ్బంది కలిసి చేవూరు గ్రామ చెరువులో పేకాట ఆడుతున్న శిభిరంపై దాడి చేసి, 5 మంది పేకాట ఆడుతున్న వ్యక్తులను పట్టుకున్నారు.; వారి వద్ద నుండి 84300/- రూపాయల నగదు, 3 సెల్ ఫోన్లు మరియు 2 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.వెంకట్రావు తెలిపారు. అసాంగిక కార్యకలాపాలు జరుగుతున్నట్టు సమాచారం తెలిస్తే, ఎవరైనా సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుచున్నామని, అటువంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలియజేశారు.

## శ్రీగిరి శ్రీవారికి జూనియర్ సివిల్ జడ్జి దంపతులచే మేల్ చాట్ వస్త్ర సమర్పణ - శ్రీగిరి పవిత్రోత్సవాలకు శ్రీకారం



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 08**

శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం నరసరావుపేటకు చెందిన జూనియర్ సివిల్ జడ్జి కంది నరేంద్ర రెడ్డి స్వప్న దంపతులు శ్రీగిరి నిలయునికి మేల్ చాట్ వస్త్రాలను సమర్పించారు. వేద పండితులు, అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అంద చేయడంతో పాటు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి.. ధర్మకర్తల మండలి ప్రతినిధులు కంది నరేంద్ర రెడ్డి దంపతులను అభినందించారు. శ్రీగిరి పవిత్రోత్సవాలు ప్రారంభం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలు శుక్ర వారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీవారికి శుక్రవార అభిషేకం నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో శ్రీవారి పవిత్రోత్సవ కార్యక్రమాలు వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం శాస్త్రోక్తంగా జరిగాయి. మేదినీ పూజ, అంకురార్పణ, చతుర్వేద పారాయణ, రక్షాబంధనం కార్యక్రమాలు అత్యంత భక్తి నిష్ఠలతో నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి.. ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మి కుమారి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్, ఆలూరు జై శంకర్ తదితరులు పర్యవేక్షించారు. భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అంద చేశారు. పవిత్రోత్సవాలలో భాగంగా శని వారం ఉదయం 9 గంటలకు శ్రీవారికి విశేష స్నపన తిరుమంజనం, సుదర్శనారాధన, హోమ కార్యమాలు, రాత్రి 9 గంటలకు శ్రీవారికి ఏకాంత సేవ జరుగుతాయని శ్రీవారి పవిత్రోత్సవాలలో పాల్గొన దలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.

## ఘనంగా శ్రీ వరలక్ష్మీ వ్రతం





**దొనకొండ ఆగస్ట్ 8 పెన్ పవర్**

మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో శ్రీ ఆనంద ఆశ్రమంలో సామూహిక వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు పురోహితులు వినుకొండ కడియాల ఆంజనేయ శాస్త్రి శాస్త్రోక్తంగా నిర్వహించారు ఉదయం 9 గంటల నుండి గణపతి పూజ కలసపూజ శ్రీ వరలక్ష్మి అష్టోత్తర శతనామావళి పూజ శ్రీ వరలక్ష్మి కథలు వివరించారు తదనంతరం మహా నైవేద్యాలు సమర్పించారు వ్రతంలో పాల్గొన్న మహిళ భక్తులు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు తదనంతరం మహిళలు సామూహిక హారతులు ఇచ్చారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు నల్ల వెంకటరెడ్డి దొనకొండ ప్రఖండ అధ్యక్షురాలు మంచా మీనా కుమారి గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు శ్రీ భైరవానంద స్వామి తీర్థప్రసాదాలు అన్నప్రసాద వితరణ చేశారు.

## డా.ప్రతిభను ఆశీర్వదించిన మాజీ మంత్రి

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 8:**

సీనియర్ పాత్రికేయులు కామేపల్లి రమణయ్య ,భిక్షావతిల కుమార్తె డాక్టర్ ప్రతిభ వివాహ సందర్భంగా శుక్రవారం మాజీమంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి ఆమెను కలసి ఆశీర్వదించారు. డాక్టర్ ప్రతిభకు బాపట్ల జిల్లా రేపల్లె మున్సిపాలిటీ ఓలేటి మధుసూదన్ రావు కుమారుడు డాక్టర్ అవినాష్ తో శనివారం రేపల్లెలో వివాహం జరగనుంది. ఈ నేపథ్యంలో పట్టణంలోని సాయి నగర్ లో వధువు స్వగృహం లో మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి డాక్టర్ ప్రతిభను ఆశీర్వదించారు. మహీధర్ రెడ్డి వెంట ఇంటూరి హరిబాబు, వింజం వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.



## కొండి కందుకూరులో బాబు షూరిటీ మోసం గారంటీ కార్యక్రమం








**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 7**

మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు మండలంలోని కొండి కందుకూరు లో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన వాగ్దాలను, హామీలను అమలు చేయలేక, ప్రజలను మభ్యపెడుతున్న కూటమి ప్రభుత్వ వైఫల్యాలను క్యూఆర్ కోడ్ తో ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి తిరుగుతూ వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష వైకాపా నాయకులను కేసులతో భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. కేసులతో ప్రతిపక్షాల గొంతును నొక్కలేరని ఇదే విధంగా కొనసాగితే ప్రజలే మీకు బుద్ధి చెప్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈదర రమేష్, తోకల కొండయ్య, చీమల రాజా, గోగినేని రామాంజనేయులు, నర్సారెడ్డి,గుళ్ళ రోశయ్య,అల్లం బల్లయ్య, చల్లా శ్రీను, వాకా శ్రీనివాసరెడ్డి, దొడ్డంరెడ్డి మదన్మోహన్ రెడ్డి, రామయ్య,బాలకృష్ణ,రామారావు,రమేష్ , కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ నేత్ర వైద్యుడు డాక్టర్ నల్లమోతు ప్రసాద్ రావు కన్నుమూత



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 08:**

పట్టణంలోని సుబ్బయ్య తోటలో ఉన్న రాయుడు కంటి ఆసుపత్రి అధినేత, ప్రముఖ నేత్ర వైద్యుడు డాక్టర్ నల్లమోతు ప్రసాద్ రావు కన్నుమూశారు. గత 40 సంవత్సరాలుగా ఆయన రాయుడు కంటి ఆసుపత్రిలో వేలాది మందికి వైద్య సేవలు అందించారు. డాక్టర్ ప్రసాద్ రావు మృతి పట్ల చిలకలూరిపేట ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి వైద్య రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.

# గణపవరంలో రోడ్డు ప్రమాదం, ముగ్గురికి తీవ్ర గాయాలు




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 08:**

నాదెండ్ల :మండలం గణపవరం గ్రామం వద్ద ఒంగోలు నుంచి గుంటూరు వెళ్తున్న కారు గణపవరం కొత్త బైపాస్ వద్ద అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి.వారు రెగ్యులర్ చెకప్ కోసం గుంటూరులోని ఒక ఆసుపత్రికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న హైవే అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను గుంటూరు వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు.

# శ్రీ శింగరుట్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి నియామకముకు దరఖాస్తు ఆహ్వానం



**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 8**

కారంపూడి మండలం, పేటసన్నేగండ్ల గ్రామ శివారులో స్వయంభూగా వెలిసిన శ్రీ శింగరుట్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి నియామకముకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు దేవాదాయ శాఖ కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు శ్రీ శింగరుట్ల లక్ష్మీ నరసింహ స్వామి దేవదాయ కార్యనిర్వహణ అధికారి శివ నాగిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీ శింగరుట్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి నియామకముకు దరఖాస్తుకు ఎవరైనా ఆసక్తి ఉన్నట్లయితే ఈనెల 26 లోపు పల్నాడు జిల్లా దేవదాయ ధర్మదాయ శాఖ అధికారికి అందజేయాలని అయన సూచించారు.

# డెంగ్యూ కేసులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: ఆర్డిఓ

**వేటపాలెం , పెన్ పవర్, ఆగస్టు 08**

మండలంలో డెంగ్యూ కేసులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డిఓ తెలిపారు. పందిళ్ళపల్లిలో 3 డెంగ్యూ కేసులు నమోదైన విషయం అందరికీ విజితమే వీరిలో ఇద్దరు డిశ్చార్జ్ అయ్యారని, కేవలం ఒక పాపకు మాత్రమే డెంగ్యూ యాక్టివ్ లో ఉందని తెలిపారు. శుక్రవారం మండలంలోని పలు ప్రాంతాల్లో ఆర్డీవో విజిట్ చేసి పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలని తెలిపారు. డెంగ్యూ మలేరియా రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు డంపింగ్ యాడ్ కు తరలించాలన్నారు. దోమల వ్యాప్తి అరికట్టడానికి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రామకృష్ణ, ఎంపీడీవో వై రాజేష్ బాబు, ఈ ఓ ఆర్ డి అన్నం శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శులు మాల్యాద్రి, సురేంద్ర, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ హరి హర క్షేత్రంలో వైభవంగా కుంకుమ అర్చనలు







**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 08**

శ్రావణ మాసం శుక్రవారం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో; వరలక్ష్మి వ్రతం సందర్భంగా; మహిళలతో; సామూహిక కుంకుమార్చన అత్యంత వైభవం గా నిర్వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు క్షేత్రంలో కొలువై వున్న సర్వ దేవతలకు విశేష పూజలు నిర్వహించారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆలయ అర్చకులు హరి వెంకట కుమారా చార్యులు పూజాది కార్యక్రమం నిర్వహించారు.

# పేదల వైద్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్: ఎమ్మెల్యే ఏలూరి

## ఎమ్మెల్యే ఏలూరి కృషితో రూ.6 లక్షల ఎల్ఓసి లు మంజూరు

## ముగ్గురికి అత్యవసర వైద్యానికి ఎమ్మెల్యే సిఫార్స్

## ఒకేరోజు మూడు ఎల్ఓసిలను మంజూరు చేసిన ప్రభుత్వం



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 8**

పేదల అత్యవసర కార్పొరేట్ వైద్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసాగా నిలుస్తుందని, ఆపదలో పేదల ప్రాణాలు కాపాడేందుకు ఎంతగానో సీఎంఆర్ ఉపకరిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి సిఫార్సు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ అత్యవసర ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి సైతం సీఎంఆర్ఎఫ్ ద్వారా లక్షల రూపాయలు వైద్యం అందించి ప్రాణాలకు భరోసాగా నిలుస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ అమలవుతున్న ప్రభుత్వానికి ఎంతో భారమైనప్పటికీ , పేదలకు కార్పొరేట్ వైద్య సేవలతో అత్యవసర చికిత్స అందించేందుకు సీఎంఆర్ఎఫ్(ఎల్ వో సి లు) లెటర్ ఆఫ్ క్రెడిట్ ప్రాణాలకు అండగా నిలిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో సీఎంఓ (సీఎంఆర్ఎఫ్ ) విభాగం పనితీరు అద్భుతంగా ఉందన్నారు. ముగ్గురు అత్యవసర వైద్యానికి తాను సిఫార్సు చేయడంతో తక్షణమే స్పందించి గంటల వ్యవధి లోనే ఎల్ఓసిలు (లెటర్ ఆఫ్ క్రెడిట్) అందించి ప్రాణాలు కాపాడరన్నారు. పర్చూరు మండలం గోరంట్లవారిపాలెం కు చెందిన తొండెపు పార్వతమ్మ అనారోగ్యంతో పరిస్థితి సీరియస్ గా ఉండడంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఏలూరి ఆశ్రయించారు. ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాలతో క్యాంపు కార్యాలయ ప్రతినిధులు సీఎంఓను సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధి రెండు లక్షల ఎల్ఓసిని మంజూరు చేశారు.అలాగే యద్దనపూడి మండలం జాగర్లమూడి కు చెందిన మొరస తిరుపతి రాయుడు బైపాస్ సర్జరీ నిమిత్తం ఎమ్మెల్యే ఏలూరిని కలవగా తక్షణమే ఆగ మేఘాల మీద ఎల్ వో సి అందించేలా చర్యలు తీసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ2 లక్షలు ఎల్ఓసి మంజూరైంది. మార్టూరు మండలం దేగరమూడికి చెందిన చిన్నారి తల్లి (గాయత్రి దాసరి) అత్యవసర వైద్య నిమిత్తం ఎమ్మెల్యే ఏలూరిని ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి సీఎంఆర్ఎఫ్ నుంచి 2 లక్షలు మంజూరు చేయించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాలతో ఆయా ఎల్ఓసి లను క్యాంపు కార్యాలయ ప్రతినిధులు కొమ్మినేని వెంకట్, అఖిల్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తక్షణమే స్పందించి వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసిలు అందజేసిన ఎమ్మెల్యే ఏలూరి సేవకు రుణపడి ఉంటామన్నారు.

# జరిగే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ఉండాలి

## ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ పులి శ్రీనివాసులు

**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.08**

అరండల్ పేట, వసంతరాయపురం, మల్లికార్జున పేట, శ్రీనగర్, అమరావతి రోడ్ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను, డ్రైన్ ఆక్రమణలను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజినీరింగ్ అధికారులు సమర్ధవంతంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి పని నిర్దేశిత గడువు మేరకు పూర్తి అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, జాప్యం జరిగితే ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. ఏఈల వారీగా రోడ్లపై ప్యాచ్ వర్క్ లను చేపట్టాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరా జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా శ్యాంపిల్స్ తీసి ప్రత్యేకంగా రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అనంతరం అమరావతి రోడ్ లో, రోడ్ ఆక్రమణలను గమనించి, శంకర్ విలాస్ వంతెన పనులతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నందున రోడ్లు, డ్రైన్లపై ఆక్రమణల తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఆక్రమణల వలన ట్రాఫిక్ సమస్యతో పాటు డ్రైన్లలో మురుగుపారుదలకు అడ్డుగా ఉంటుందన్నారు. ఆక్రమణలను ఎట్టి పరిస్తితుల్లో ఉపేక్షించ వద్దని, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టం చేశారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.




# చీరాలలో నేటి నుంచి 36వ అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ పోటీలు



**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 08**

చీరాల విఆర్ఎస్ అండ్ వై ఆర్ ఎన్ కళాశాల వేదికగా శనివారం నుండి మూడు రోజులపాటు 36వ అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ సెలక్షన్ పోటీలు జరగనున్నాయని బాపట్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ వెంకట్ రెడ్డి తెలిపారు. సందర్భంగా సెలక్షన్ కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను క్రీడమైనదానంలో పూర్తి చేశారు. అథ్లెటిక్స్ మీట్ ఎమ్మెల్యే మాలకొండయ్య సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు భోజన వసతి, క్రీడా సామాగ్రి అందించేందుకు యువ నాయకులు మద్దులూరి మహేంద్ర ముందుకొచ్చి సహకారం అందించారని తెలియజేశారు. సుమారు 2000 మంది క్రీడాకారులు ఈ పోటీల్లోపాల్గొననున్నారని.. అంతర్జాతీయ స్థాయిలో క్రీడలలో రాణించేందుకు ఇటువంటి అథ్లెటిక్స్ మీట్ లు క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. 50 ఏళ్ల తర్వాత తొలిసారిగా చీరాలలో ఈ మీట్ నిర్వహించడం ద్వారా ఎంతోమంది క్రీడాకారులను వెలిగితే అవకాశం ఉందని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు స్వామిరెడ్డి, అరుణకుమార్, అనంతపూర్, గోపి, రాజు టీడీపీ నిర్వహణ నాయకులు మరక చంద్ర, పులి హరికృష్ణ, బాలాజీ, తేజ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో : వెంకటేష్






**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 08**

వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ ఆమోదగిరిపట్నంలో శ్రీ వరసిద్ధి వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు చీరాల ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, వారు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న నాయకులు, స్థానిక నాయకులు, దేశాయిపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిఐఎస్ సర్వేకు పుర ప్రజలు సహకరించాలనీ రెవిన్యూ ఆఫీసర్ పి సుబ్బారావు విజ్ఞప్తి

## జి.ఐ.ఎస్ సర్వే పై సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 08:**

పురపాలక సంఘంలో శుక్రవారం నాడు సచివాలయ సిబ్బంది తో జి.ఐ.ఎస్.సర్వే పై రెవిన్యూ ఆఫీసర్ పి.సుబ్బారావు. సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జి.ఐ.ఎస్.సర్వే కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యాలను ఉద్దేశాలను సచివాలయ సిబ్బంది కి వివరించారు. రాష్ట్రంలోని ప్రతి పౌరునికి ప్రభుత్వ సేవలను చేరువ చేయడం,పారదర్శకతను పెంపొందించడం, మరియు పరిపాలనను మెరుగుపరచడం లాంటి ప్రభుత్వ మార్గ దర్శకాలను అనుసరించి ప్రతి ఒక్క సచివాలయం పరిధిలో సరైన పన్ను విధించడానికి డోర్ టూ డోర్ జి.ఐ.ఎస్. సర్వే కార్యక్రమాన్ని త్వర్తిగతిని పూర్తి చేసి ఆన్ లైన్లో నమోదు చేయాలని కోరారు. జి ఐ ఎస్ సర్వేకు ప్రజలు సహకరించాలి పట్టణ వాసులకు మెరుగైన సేవలు అందించేందుకు సరైన పన్ను విధించడానికి శాటిలైట్ మ్యాపింగ్ కి అనుగుణంగా, యుటిలిటీ మ్యాపింగ్ కోసం పట్టణ ప్రజలు ఇంటింటికి జిఐఎస్ సర్వే కోసమని వస్తున్న సచివాలయ సిబ్బందికి పూర్తి వివరాలను అందించి సహకరించాలనీ. పుర ప్రజలకు రెవెన్యూ ఆఫీసర్ పి. సుబ్బారావు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అర్.ఐ. గిరిబాబు. సచివాలయ అడ్మిన్ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులకు అండగా సీఎం సహాయనిధి

**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 08**

చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 33 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన రూ 39,90,544/- చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ , చీరాల మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు , తెలుగుదేశం పార్టీ స్టేట్ బీసీ సెల్ సెక్రెటరీ నాసిక వీరభద్ర , చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం పిక్కి నారాయణ , జంగిలి రాముడు , శరత్ , పల్లెపు వేణు కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# పెన్ పవర్

## గుంటూరు | బాపట్ల | పల్నాడు

# పులివెందుల, ఒంటిమిట్ట ఉపఎన్నికలో

# ప్రజల నమ్మకమే కూటమిఅభ్యర్థుల్ని గెలిపిస్తుంది : ప్రత్తిపాటి

**జగన్ పరిపాలనతో విసిగిపోయిన ప్రజలు ప్రశాంతతను...స్వేచ్ఛను కోరుకుంటున్నారు : ప్రత్తిపాటి.**

**ప్రజలు సహనం కోల్పోతే జగన్.. వైసీపీ రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా మనుగడ సాగించలేవు : ప్రత్తిపాటి**

**మంత్రి ఫరూక్.. శాప్ ఛైర్మన్ రవినాయుడుతో కలిసి ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రత్తిపాటి.**







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 08:**

చిలకలూరిపేట: గత ఐదేళ్ల జగన్ పాలనతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజానీకం.. ప్రస్తుతం కూటమిప్రభుత్వంలో ప్రశాంతంగా, సంతోషంగా ఉన్నారని మరలా జగన్ ను.. వైసీపీని నమ్మి తమస్వేచ్ఛను కోల్పోవడానికి వారు సిద్ధంగా లేరని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. ఉమ్మడి కడపజిల్లా ఒంటిమిట్ట, పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు ప్రత్తిపాటి మంత్రి ఫరూక్, శాప్ ఛైర్మన్ రవినాయుడుతో కలిసి ఒంటిమిట్టలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలో కూటమిపార్టీల విజయం నల్లేరుపై నడకేనని.. జగన్ మార్క్ అరాచకాలతో అల్లాడిపోతున్న పులివెందుల ప్రజానీకానికి అండగా నిలవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కూటమిప్రభుత్వ ఏడాదిపాలనను చూసిన ప్రజలు మరో ప్రభుత్వం గురించి.. మరో నాయకుడి గురించి ఆలోచించే పరిస్థితి లేదన్న ప్రత్తిపాటి.. జగన్ ఐదేళ్ల పాలనతో స్వేచ్ఛా..సంతోషాలను కోల్పోయిన ప్రజలు నిత్యం భయభ్రాంతులతో జీవించారన్నారు. చంద్రబాబు నాయకత్వం.. అనుభవంతో రాష్ట్రంలో దేశంలో ఏ ప్రభుత్వం అమలుచేయని పథకాలు అందించడంపై ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ప్రత్తిపాటి చెప్పారు. తల్లికి వందనం.. ఉచిత గ్యాస్ సిలిండర్లతో పాటు త్వరలోనే ఉచిత బస్సుప్రయాణంతో చంద్రబాబు మహిళల మనసులు చూరగొన్నారని ప్రత్తిపాటి తెలిపారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చేపట్టిన పీ-4 పథకాన్ని అవహేళన చేస్తున్నవారు.. ఆ పథకం అమలై ఫలితాలు పేదలకు అందాక తలదించుకుంటారని ప్రత్తిపాటి చెప్పారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలో ప్రజలు తప్పకుండా కూటమిఅభ్యర్థుల్నే గెలిపిస్తారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. పులివెందుల జడ్పీటీసీ గెలుపుకోసం జగన్ అక్రమాలు...అరాచకాలు..రౌడీయిజాన్ని నమ్ముకున్నాడని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలు సహనం కోల్పోతే జగన్ ..ఆయన పార్టీ ఒక్క నిమిషం కూడా రాష్ట్రంలో మనుగడ సాగించలేదని మాజీమంత్రి తేల్చిచెప్పారు.

# రూ. 33.14 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన. ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.08.**

ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలకు అండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న సంక్షేమ పాలనకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ నిదర్శనమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 33.14 లక్షల విలువైన చెక్కులను శుక్రవారం నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంలో 29 మంది లబ్ధిదారులకు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది కేవలం ఒక ఆర్థిక సహాయం మాత్రమే కాదని, ఇది పేదల పాలిట ఒక భరోసా అని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఒక్క సంవత్సరంలోనే రూ. 400 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించి వేలాది మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపారని ఆమె గుర్తుచేశారు. వైద్య చికిత్సలకు నిధులు లేక ఇబ్బందులు పడుతున్న వారికి, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన వారికి, నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందుతుందని ఆమె చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 3 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు చేయించామని, నియోజకవర్గ ప్రజలకు సహాయం చేయటానికి తాము సిద్ధంగా ఉంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# ప్రజా దర్బార్ కు 170 అర్జీలు

**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 08**


చీరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించి త్వరగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.దర్బార్ లో 170 అర్జీలు రాగా.. పెన్షన్ 45 అర్జీలు ఇళ్ల స్థలాలు 110 అర్జీలు ఇతర సమస్యలు 15అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మించాలా సాంబశివరావు, గంజి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకుల భద్రతా రక్షణ అంశాలపై బ్యాంకర్లతో సమావేశం నిర్వహించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 8**

బ్యాంకుల భద్రతా రక్షణ అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం, నేరాలను అరికట్టడమే లక్ష్యంగా స్థానిక బ్యాంకు నిర్వాహకులు, భద్రతా అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిఘా కెమెరాల వినియోగం, భద్రతా సిబ్బంది పనితీరు, హెచ్చరిక పరికరాలు, రెండు తాళాల పద్ధతి వంటి సాంకేతిక భద్రతా చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన చర్యలపై సూచనలు అందించారు. బ్యాంకు ప్రాంగణంలో రాత్రిపూట విద్యుత్ దీపాల సౌకర్యం, భద్రతా సిబ్బంది పహారా విధులు, నగదు రవాణా సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసు



నియంత్రణ కేంద్రానికి సమాచారం అందించాలని, ప్రజల భద్రత కోసం బ్యాంకు-పోలీసుల మధ్య సమన్వయం కొనసాగాలని అన్నారు. జిల్లాలో పెరుగుతున్న మైనపు నేరాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై చర్చ జరిపారు. ఆన్‌లైన్ మోసాలు, మోసపూరిత కాల్స్, నకిలీ వెబ్‌సైట్ల ద్వారా జరుగుతున్న మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం అవసరమని పేర్కొన్నారు. బ్యాంకు ఖాతాదారుల సమాచారం రహస్యత, సంకేతపద రహస్యత, అనుమానాస్పద లావాదేవీలను వెంటనే గుర్తించి పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మైనపు నేరాలకు సంబంధించిన ప్రత్యేక సహాయవాణి సంఖ్య 1930 గురించి, సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కార్యక్రమాలపై నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశం లో బ్యాంకు ప్రతినిధులు తమ సమస్యలు, భద్రతా అవసరాలను వివరించగా, పోలీసు అధికారులు చట్టపరంగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలన ఎస్పీ జె.వి. సంతోష్, యూనియన్ బ్యాంకు ప్రధాన నిర్వాహకుడు కె. రాంప్రసాద్, వివిధ బ్యాంకుల నిర్వాహకులు, భద్రతా అధికారులు, ఎస్‌బి-2 సిఐ పి. శరత్ బాబు, జిల్లా మైనపు నేర విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

# పిచ్చి పిచ్చి బ్రాండ్ల మద్యం కావాలని కోరుకునే వారు

# జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి - రాచకొండ లక్ష్మయ్య

**పెన్, పవర్, గుంటూరు, ఆగస్టు.08.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని వద్దు అనుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళిగెలిపిం చాలి .పోలవరం, ఇతర సాగు నీరు, తాగు నీరు ప్రాజెక్టులు వద్దు అనుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి. గుంతలు, బొక్కలు పడిన రోడ్లు కావలని అనుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి. కొత్త పరిశ్రమలు రాకూడదు అనుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి. ఉన్న పరిశ్రమలు రాష్ట్రాన్ని వదిలేసి పోవాలని కోరుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి. మాకు సాఫ్ట్వేర్స్ పరిశ్రమలు, ఏఐ , డేటా సెంటర్స్, వద్దు చికెన్ షాపులు , మటన్ షాపులు, రొయ్యల షాపులు, చేపల షాపులు ఉంటె చాలు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి. డి ఎస్ సి, పొలిసు ఉద్యోగాలు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు వద్దు అనుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి. లారీ ఇసుక ధర 50,000 రూపాయలు ఉండాలని కోరుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి.అక్రమ మైనింగ్ జరిగితే పర్వాలేదు, మాకు ఇబ్బంది ఏమి లేదు అనుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి. ప్రముఖ బ్రాండ్ల స్థానే ఊరు పేరు లేని పిచ్చి పిచ్చి బ్రాండ్ల మద్యం కావాలని కోరుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి. నాణ్యత లేని మద్యం సేవించి ఆరోగ్యాల్ని గుల్ల గుల్ల చేసుకోవాలని కోరుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి. గంజాయి విచ్చలవిడిగా లభ్యం కావలి, గంజాయి మత్తులో యువత తూగాలి అనుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళిగెలిపిం చాలి.రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించినా నాకు అనవసరం అనుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి.బెట్టింగ్ మాఫియా స్వైర్య విహారం చెయ్యాలని అనుకునే వాళ్ళు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళిగెలిపించాలి.మనిషుల్ని చంపి ఇంటికి డోర్ డెలివరీ చేస్తే తప్పేమి లేదని అనుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి. మహిళలకు భద్రత లేకపోయినా మాకు సంబంధం లేదు అనుకునే వాళ్ళు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళిగెలిపించాలి.విద్యుత్తు చార్జీల మోత మొగాలని కోరుకునే వాళ్ళు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి.ఇంటి పన్నులు,నీటి పన్ను పెంపు కావాలని కోరుకునే జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి.చెత్త మీద పన్నులు కట్టాలని కోరుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి. పెన్షన్లు 4000 వద్దనుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి.ఇంట్లో పిల్లలు ఒకొక్కరికి 15000 వద్దు, ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి 13000 చాలు ఏవ్ సరి పెట్టుకుంటాం అనుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళిగెలిపించాలి.రైతులకు ఇస్తున్న 20,000 ఆర్థిక సహాయం వద్దు 13,500 ఇస్తే చాలు అనుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి.రైతులు పంట అమ్మితే వచ్చే డబ్బులు ప్రభుత్వం మూడు నుంచి ఆరు నెలల తరువాత చెల్లించినా మాకు ఇబ్బంది లేదని అనుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళిగెలిపించాలి.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వద్దే వద్దు, చార్జీలు కట్టుకొని తిరుగుతాం అనుకునే



వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి.మహిళలకు మూడు సీలిండర్లు వద్దు అనుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి.5 రూపాయలకే టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం భోజనం అందించే అన్న కాంటీన్లు వద్దు అనుకునే వారు జగన్మోహన్ రెడ్డి నిమళ్ళిగెలిపించాలి.తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వచ్ఛమైన నెయ్యితో కాకుండా కల్తీ నెయ్యితో లడ్డు ప్రసాదం కావాలని కోరుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి.అంతర్వేది రథం దగ్ధం, దుర్గమ్మ ఆభరణాల చోరీ, రామతీర్థాల రాములు వారి విగ్రహం తల తీసెయ్యడం లాంటి సంఘటనలు పునరావృతం కావాలంటే జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి.తమ ఆస్తి పత్రాలు తమ వద్ద కాకుండా ప్రభుత్వం దగ్గర ఉంటె నాకు అభ్యన్తరం లేదని అనుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్. ప్రవేశపెట్టి మన ఆస్తులకు భద్రత లేకుండా పోయినా మాకు అనవసరం అనుకునే వారు జగన్ ని మళ్ళి గెలిపించాలి.ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు, స్వేచ్ఛ లేకుండా పోయినా మాకు అనవసరం అనుకునే వారు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళిగెలిపిం చాలి.ప్రభుత్వం ఉద్యోగులకు ఇన్స్టాల్మెంట్ పద్ధతుల్లో జీతాలు, పెన్షన్లు, గ్రాట్యుటీ ఇచ్చినా మాకు అనవసరం అనుకునే వాళ్ళు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళిగెలిపించాలి.కాంట్రాక్టర్లకు ఏళ్ళ తరబడి బిల్లులు ఇవ్వకపోయినా మాకు ఎం సంబంధం అనుకునే వాళ్ళు జగన్మోహన్ రెడ్డి ని మళ్ళి గెలిపించాలి. చివరిగా : అభివృద్ధి లేకపోయినా, అడ్డదిడ్డంగా అప్పులు చేసేసినా, కార్పొరేషన్ల పేరుతో అప్పులు చేసినా, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టినా, భూములు ఆక్రమించినా, దొచ్చుకున్న, దాచుకున్నా మాకు సంబంధం లేదు, రోజుకి 30 రూపాయల పథకాలు మా మోహన పడేస్తే చాలు అనుకునే వాళ్ళు జగన్మోహన్ రెడ్డిని మళ్ళి గెలిపించాలని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

# బీసీల సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

– రాష్ట్ర బి.సి కార్పొరేషన్ డైరెక్టర్ నిడమానూరి రమేష్



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 08**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే బీసీలకు, ముఖ్యంగా నాయీబ్రాహ్మణులకు గుర్తింపు గౌరవం వచ్చిందని, బార్బర్ షాపులకు అందిస్తున్న 150 యూనిట్ల ఉచిత విద్యుత్ ను 200 యూనిట్లకు పెంచడం కూటమి ప్రభుత్వం బీసీల అభ్యున్నతే లక్ష్యంగా పాలన అందిస్తున్నదని రాష్ట్ర బి.సి కార్పొరేషన్ డైరెక్టర్ నిడమానూరి రమేష్ అన్నారు. శుక్ర వారం ఒంగోలు నగరంలోని నాయి బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల్ని ఆదుకున్న ఘనత అప్పటికి ఇప్పటికీ ఒక చంద్రబాబునాయుడు కే చెందుతుందని అన్నారు. గతంలో కూడా ఆదరణ పథకం ద్వారా నాయి బ్రాహ్మణులను తెదేపా ప్రభుత్వం ఆదుకున్నదని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పెళ్లూరి చిన్న వెంకటేశ్వర్లు, పిలుట్ల సుధాకర్ రావు, అన్నవరపు వెంకటరావు, కొణిజేటి రామకృష్ణ , గుంటూరు సారధి, నిడమానూరి యలమందరావు, బూసరపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం





**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 8**

పొదిలిలో శుక్రవారం నాడు ఎంతో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పొది లమ్మ , కన్యకా పరమేశ్వరి ఆలయాలతో పాటు పలు అమ్మవార్ల ఆలయాలకు మహిళలు వెళ్లి ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే తెల్లవారుజాము నుండే మహిళలు తమ ఇళ్లలో కూడా వరలక్ష్మి చిత్రపటాలకు పూజారి కార్యక్రమాలు నిర్వహించి, తమ భక్తి ప్రవక్తులను చాటుకున్నారు. వరలక్ష్మి వ్రత సందర్భంగా పట్టణంలోని ఆలయాలు మహిళా భక్తులతో కిటకిటలాడాయి. పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వి వేమన ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# చింతలపల్లిలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో జన సురక్ష పథకాలపై అవగాహన సదస్సు

ప్రతి వ్యక్తికి భీమా ఆర్థికంగా కొంత ఉపశమనం కలిగిస్తుంది.

ప్రమాదాలు చెప్పి రావు ,ప్రమాదం జరిగిన తర్వాత ఆ వ్యక్తి గల ఇన్సూరెన్స్ ఆ వ్యక్తికి కుటుంబ సభ్యులకు ఉపయోగపడుతుంది.

కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న భీమా పథకాలపై అవగాహన కలిగి ఉండాలి.

కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ ఫరూక్.







**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 8**

ప్రతి వ్యక్తికి భీమా తప్పనిసరి అని, అది ఆ వ్యక్తి ప్రమాదానికి గురైన సందర్భంలో ఆర్థికంగా కొంత ఉపశమనం కలిగిస్తుందని కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్ పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీం అన్సరియా ఆదేశాల మేరకు, కొమరోలు మండలం చింతలపల్లి గ్రామంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న జన సురక్ష భీమా పథకాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశానికి యూనియన్ బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ ఫరూక్ అధ్యక్షత వహించగా, ఆ గ్రామ సర్పంచ్ సారే రమణమ్మ , ఎంపీటీసీ సభ్యులు సారే సుజాత ,మాజీ సర్పంచ్ సారే జనార్దన్ నాయుడు గిద్దలూరు యూనియన్ బ్యాంకు సి ఎస్ ఎఫ్ అధికారి బాబురావు, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆ సందర్భంగా కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ ఫరూక్ మాట్లాడుతూ, ప్రమాదాలు ముందస్తుగా చెప్పి రావని, ప్రమాదం జరిగిన తరువాత ప్రమాదానికి గురైన వ్యక్తి తోపాటు అతని కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఎంతో ఇబ్బందులకు, ఆందోళనకు గురవుతారని ఆయన తెలిపారు. అలాంటి పరిస్థితులలో గతంలో చేసిన బీమా పాలసీలు ఎంతగానో ఆదుకుంటాయని ,ఆ కుటుంబానికి కొంతలో కొంత ఉపశమనం కలుగుతుందని అన్నారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జన సురక్ష పథకాలు పీఎం ఎస్బిఐ పిఎం జె జె బి వై అటల్ పెన్షన్ యోజన తదితర అన్ని రకాల పథకాలపై అవగాహన కలిగి ఉండి వాటిలో సభ్యత్వం తీసుకుని బీమా సౌకర్యం పొందాలని ఆయన కోరారు .అంతేకాక రూపే డెబిట్ కార్డు ఎంతగానో ఉపయోగపడుతుందని, అందువల్ల ప్రతి వ్యక్తి రూపే డెబిట్ కార్డు, దాని వినియోగం, కార్డు వల్ల వల్ల కలిగే ప్రయోజనాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా పథకం ద్వారా కేవలం 350 రూపాయల ప్రీమియంతో రెండు లక్షలు తో కలిపి మొత్తం ఆరు లక్షల రూపాయల వరకు భీమా సౌకర్యం పొందే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా చేతివృత్తుల వారికి తొలి విడతగా లక్ష రూపాయల వరకు రుణ సౌకర్యం కలుగుతుందన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా ఎస్సీ ఎస్టీలకు నూరు శాతం సబ్సిడీతో ఉచితంగా సోలార్ కనెక్షన్లు మంజూరవుతాయని, మిగిలిన వారి కూడా బ్యాంకులు సబ్సిడీతో కూడిన రుణ సౌకర్యం కల్పించి సోలార్ కనెక్షన్లు పొందేందుకు సహకరిస్తాయని ఆయన తెలిపారు. పి ఎం సూర్య ఘర్ పథకం కనెక్షన్ తీసుకునే లబ్ధిదారులకు విద్యుత్ బిల్లులు గణనీయంగా తగ్గిపోతాయని, అందువల్ల ప్రజలు పీఎం సోలార్ ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. చింతలపల్లి మాజీ సర్పంచ్ జనార్దన్ నాయుడు మాట్లాడుతూ, తమ చింతలపల్లి పంచాయతీలోని ప్రజలకు బ్యాంకులపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ భీమా పథకాలపై అవగాహన కల్పించడంతోపాటు, రుణ సౌకర్యాలు, భీమా సౌకర్యాలు, తదితర అన్ని రకాలుగా బ్యాంకులు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించడం అభినందనీయం, హర్షనీయం అంటూ కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఫారుక్ తో పాటు సిబ్బందిని అభినందించారు .ఆ కార్యక్రమంలో కొమరోలు యూనియన్ బ్యాంక్ బీ.సీలు తిరుమలయ్య ,బ్రహ్మయ్య తోపాటు వివోఏలు ,పొదుపు సంఘాల మహిళలు ,చింతలపల్లి గ్రామపంచాయతీలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ సన్నారెడ్డి నిరంజన్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు







**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 8:**

కందుకూరు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు చిరపరిచితులు, సేవాతత్పరత కలిగిన సన్నారెడ్డి సురేష్ రెడ్డి (సురేష్ రెడ్డి చికెన్ సెంటర్) కుమారుడు, డాక్టర్ నిరంజన్ కుమార్ రెడ్డి జన్మదినం నేడు. ప్రతి సంవత్సరం లాగానే, ఈ రోజు కూడా స్థానిక కందుకూరు రోడ్డులో గల మానసిక వికలాంగుల కేంద్రంలో, కేక్ కట్ చేసి వారి నడుమ తన పుట్టినరోజు ను జరుపుకున్నారు. ఈ సందర్భంగా 70 మంది పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేసి తన సేవా గుణాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి సోదరుడు మోహన్ కిషోర్ రెడ్డి, స్నేహితులు, ఆత్మీయులు పాలుపంచుకున్నారు.

# విద్యుత్ సరఫరా నిలిపివేత

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 08**

విద్యుత్ మరమ్మత్తుల కారణం గా శనివారం పీర్ల మాన్యం, అరుణోదయ కాలనీ,టీచర్స్ కాలనీ, సమత నగర్, శ్రీ రామ్ కాలనీ, శ్రీ కృష్ణ నగర్ తదితర ప్రాంతాలలో ఉదయం 10 గం నుండి మధ్యాహ్నం 12గం వరకు విద్యుత్తు సరఫరా కు అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డి ఈ ఈ కె వి పాండురంగ రావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన వ్యక్తికి 1,000 రూపాయలు జరిమానా.

బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ

ఎస్సై నాగరాజుకు పట్టుబడిన వ్యక్తి.


గిద్దలూరు కోర్టులో హాజరు పరిచిన వ్యక్తికి 1,000 రూపాయలు జరిమానా విధించిన న్యాయమూర్తి భరత్ చంద్ర.




**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 8**


బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ పోలీసులకు పట్టుబడిన వ్యక్తికి గిద్దలూరు న్యాయమూర్తి భరత్ చంద్ర వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు తెలిపారు. కొమరోలు మండల పరిధిలో ఇటీవల ఒక వ్యక్తి బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తుండగా తాము గుర్తించి ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. ఆ మేరకు ఆ వ్యక్తిని గురువారం గిద్దలూరు కోర్టు లో హాజరుపరచగా న్యాయమూర్తి భరత్ చంద్ర బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ పట్టుబడిన వ్యక్తికి విచారణ అనంతరం ?1000 జరిమానా విధించారని ఎస్ఐ తెలిపారు. నా డబ్బు ,నా బాటిల్ ,ఏ ప్రదేశంలోనైనా మద్యం సేవిస్తా , అంతా నా ఇష్టం అంటే కుదరదు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ కనిపించారా..ఖబర్దార్. జరిమానా రూపంలో జేబులకు చిల్లు పడినట్లే. మోయలేని అవమాన భారం తలకు . ఎత్తుకున్నట్లే. అంటూ మండలంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించాలనుకుని అత్యుత్సాహం చూపే మద్యం ప్రియులకు ఎస్ఐ నాగరాజు గట్టిగా హెచ్చరిస్తున్నారు. గురువారం కోర్టు కోర్టుకు హాజరు పరిచిన వ్యక్తి 1000 రూపాయలు జరిమానా తోనే బయటికి వచ్చాడు. భవిష్యత్తులో జరిమానాలు మరింత పెరిగే అవకాశం ఉంది. అంతేగాక జైలు శిక్షలు కూడా పడే అవకాశాలు లేకపోలేదు. జాగ్రత్త...అంటూ ఎస్ఐ నాగరాజు మరో మారు హెచ్చరిస్తున్నారు.

# అర్ధవీడులో వైభవంగా వరలక్ష్మీ వ్రతము









**అర్ధవీడు, పెన్ పవర్ , ఆగస్టు8**

అర్ధవీడు మండలం లోని అర్ధవీడు స్థానిక కోదండ రామస్వామి దేవస్థానము నందు శుక్రవారము ఉదయం 10.గంటలకు నుండి సామూహిక వరలక్ష్మీ వ్రతము మరియు సీతా దేవి, సరస్వతి దేవి, వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవార్లకు వడి బియ్యము కార్యక్రమము వైభవంగా జరిగింది. వరలక్ష్మీ వ్రతము అనగా శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చె శుక్రవారాన్ని, శ్రావణ శుక్రవారము అని, వరలక్ష్మీ వ్రతము అని పిలుచుకుంటాము. ఈ వ్రతాన్ని ముత్తయిదులు అందరు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించే వ్రతం. ఈ వరలక్ష్మీ వ్రతం. వరాలు ఇచ్చే తల్లి కనుకనే ఈమెను “వరలక్ష్మీ దేవి” గా పూజిస్తాము. ఈ వ్రతం భవిషోత్తర పురాణమందు పార్వతీదేవికి పరమేశ్వరుడు వివరించి చెప్పిన వ్రత కథ ఇది. ఈ వరలక్ష్మీ వ్రతములో మహిళలు అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. స్త్రీలు ఎంతో భక్తి శ్రద్ధలతో సౌభాగ్యం మరియు మాంగళ్యబలం పదిలంగా వుండాలని సిరిసంపదలు, సంతానాభి వృద్ధి కలిగి ధన దాన్యలతో సుఖ సౌఖ్యాలు కలగాలని, కోరుకుంటు మహిళలు పూజలు నిర్వహించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## శ్రీ పోలేరమ్మ ఆలయంలో వరలక్ష్మీ వ్రత పూజలు





**నాయుడుపేట, పెన్ పవర్, ఆగష్టు 8**

నాయుడుపేట పట్టణంలోని గ్రామదేవత శ్రీ పోలేరమ్మ ఆలయం లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతం పర్వదిన సందర్భంగా అమ్మవారి విగ్రహంతో పాటు ఆలయాన్ని మట్టి గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. పట్టణంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# దశ దిశ లేని దశాబ్దాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల...

### పాలకులు పట్టించుకోకపోవడంతో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం ఈ పాఠశాల విద్యాప్రగతికి అవరోధం..

**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగష్టు 8**

విద్య వ్యవస్థ లో సమూల మార్పులు తీసుకోవచ్చి విద్యార్థుల భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా మార్చి ఆదర్శ విద్యా వ్యవస్థగా తీర్చిదిద్దుతామన్న పాలకుల మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు అనే అందుకే ఇంకా దశాబ్దాల కాలంగా ఎదుగు బొదుగు లేక అద్వాన స్థితిలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇందుకు నిదర్శనం వివరాల్లోకెళ్తే.... సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు పాలన ప్రజల ముంగిటికే తీసుకురావాలి విద్యా వ్యవస్థలో సమాజంలో మార్పు వస్తుంది. అనే ఉద్దేశంతో ఆనాటి ముఖ్యమంత్రిగా ఉన్న నందమూరి తారక రామారావు మండల వ్యవస్థను ఏర్పాటు చేసి వెనుకబడిన ప్రాంతాల్లో పాఠశాలలు ఏర్పాటు చేస్తే 1986-1987 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ ఉన్నత పాఠశాల పెళ్లకూరు మండల కేంద్రానికి రావడం అదృష్టంగాను వరంగాను ప్రజలు భావించారు. తమ పిల్లలు సుదూర ప్రాంతాలకు పోవడం తప్పుతుందని ఆశపడ్డారు. 1986-1987 విద్యా సంవత్సరంలో పెళ్లకూరు, కొత్తూరు విద్యార్థులు చిల్లకూరు పాఠశాల చదువుకునేవారు. మండల ఈ పాఠశాల ఏర్పాటు అవడంతో మొదటిసారిగా ఆరవ తరగతి విద్యార్థులను మధ్యలో తీసుకొచ్చి కొత్తూరులో అద్దె ఇల్లు తీసుకొని ప్రారంభించడం జరిగింది. అప్పటినుండి కనీస మౌలిక వసతులు కానీ సరైన సంఖ్యలో బోధన సిబ్బంది గానీ మంచినీటి వసతి గాని ఆట స్థలంగానే లేకుండా పాఠశాలను నడుపుతూ రావడంతో పదవ తరగతిలో మొదటి బ్యాచ్ లో పదిమంది విద్యార్థులు గాను కేవలం ఒకరు మాత్రమే తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం జరిగింది. పాఠశాల ప్రభుత్వం కూడా సరిగ్గా అద్దె చెల్లించకపోవడంతో ఇంటి యాజమాని తరచూ పాఠశాల వారితో ఖాళీ చేయమని గొడవలు జరిగేవి ఇలా పాఠశాల 2005 వరకు కనీస సిబ్బంది వసతులు నోచుకోక అద్దె భవనంలోనే కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు అద్దె భవనాలలో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలను పెళ్లకూరు మిట్ట మీదకు తీసుకొచ్చి పక్కా భవనాలు నిర్మించడంతో ఆ సమయంలోనే 2005లో రెండున్నర ఎకరా



పెళ్లకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల

స్థలం ఉన్నత పాఠశాలకు కేటాయించి 7 లక్షల రూపాయల నిధులతో పాఠశాల భవనం కేటాయించడం జరిగింది. అయితే పాఠశాలకు పూర్తిస్థాయిలో ప్రహరీ లేదు. పొలాల మధ్యలో పాఠశాల ఉండడంతో పశువులు పాఠశాలలో సంచరిస్తూ ఉంటాయి. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్న వంటశాల మాత్రం ఇప్పటికే లేదు. దీనితో ఇంటి నుండి వంట చేసుకోని రావలసిన పరిస్థితి మధ్యాహ్న భోజనం "మెనో "పాఠశాల గోడల మీద సమాచారం కనబడదు. ఇంటిదగ్గర వంట చేసుకుని రావడంతో పర్యవేక్షణ కొరవడుతుంది. అని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. 116 మంది విద్యార్థులు ఉన్న ఆ స్థాయిలో మరుగుదొడ్లు లేవు, లైబ్రరీ, ల్యాబ్ ఉంది అని చెబుతున్నా దాని పర్యవేక్షించే వాళ్ళు లేకపోవడంతో ఉన్న ప్రయోజనం లేకుండా ఉంది. ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయుల్లో ప్రధాన ఉపాధ్యాయులు తో పాటు మరో ఇద్దరు ఎం ఇ ఓ లుగా వెళ్లిపోవడంతో ప్రస్తుతం కేవలం గణితం, సోషల్ ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. తాత్కాలిక సర్దుబాటు ఉపాధ్యాయులుగా మరో పాఠశాల నుండి సర్దుబాటు చేస్తున్నారు. మిగతా ఉపాధ్యాయులతో పాటు పి ఈ టి , క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కూడా లేని వ్యవస్థ కొనసాగడంతో నాటి నుండి నేటి వరకు పదవ తరగతిలో



పాఠశాలలోని విద్యార్థులు

సంతృప్తికరమైన ఫలితాలు సాధించిన దాఖలు లేవు. ఈ విద్యా సంవత్సరంలో ఐదు మంది విద్యార్థులు ఫెయిల్ అవ్వడం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం మౌలిక వసతులు కల్పించకుండా బోధన సిబ్బందిని కేటాయించకుండా మెగా పేరెంట్స్ డే పేరుతో గిన్నిస్ రికార్డుల కోసం సమావేశంలో పెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రయోజనం ఏమిటని తల్లిదండ్రులు అంటున్నారు. 2016 లో బీసీ హాస్టల్ పెట్టడంతో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని పాఠశాల ఉపాధ్యాయులు తమ పిల్లలకు వసతి దొరుకుతుందని విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందపడ్డారు. అయితే సరైన వసతి సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతో కొంతకాలానికి అది మూత పడినది. తరువాత కొద్ది సంవత్సరాలు తర్వాత బాలికలకు జూనియర్ కళాశాల ప్రారంభించిన మొదట్లోనే కనీస మౌలిక వసతులు, బోధనా సిబ్బంది లేక అది కూడా మూతబడినది. అయితే ముఖ్యమంత్రి రాష్ట్రా విద్యాశాఖ మంత్రి మెగా పేరెంట్స్ డే లో ప్రభుత్వ పాఠశాలలో సీట్లు లేవు అని బోర్డులు పెట్టే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలని వారికి మేము అన్ని విధాలుగా సహకరిస్తామని చెప్పడం జరిగింది. అయితే ఎక్కడో ఒకచోట ఉపాధ్యాయులు సేవా భవంతో పనిచేస్తూ కనిపించడం జరుగుతుంది.



ఓవైపు ప్రహరీ గోడలు లేని పాఠశాల

అలా ఈ మధ్య మన రాష్ట్రంలో కూడా ఓ ఉపాధ్యాయుడు విద్యార్థులు కాలువ దాటి విద్యార్థులు రాలేకపోవడంతో సొంత నిధులతో వంతెన నిర్మాణం చేయడం ఒకచోట ఓ ఉపాధ్యాయుడు తన కుటుంబం వదిలి అక్కడే ఉండి పనిచేయడం ఈ పాఠశాలలో కూడా ఓ ఉపాధ్యాయుడు ఉద్యోగ విరమణ చేసిన స్వచ్ఛందంగా వచ్చి పని చేయడం జరుగుతుంది. ఇలాంటివారిని అభినందించాల్సిందే ఇతరులు స్ఫూర్తిగా తీసుకోవాల్సిందే. వీరి శక్తి మాత్రమే చాలదు ప్రభుత్వం అన్ని వసతులు కల్పించి బోధన సిబ్బందిని ఏర్పాటు చేయాలి. పాఠశాలలో పనిచేసే ప్రధానోపాధ్యాయుడు ఎవరైనా చొరవ తీసుకొని విద్యార్థులు, తల్లిదండ్రులను, పూర్వ విద్యార్థులను, ప్రజాప్రతినిధులను కలపడం కలవడం మిగతా ఉపాధ్యాయులను కలుపుకొని పాఠశాల అభివృద్ధికి తమ వంతు అంకితభావంతో కృషి చేస్తే ఈ పాఠశాలలో ఇలాంటి పరిస్థితులు ఉండవు. ప్రభుత్వంతో పాటు ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు కలిసి తాము పాఠశాలను అభివృద్ధి చేసుకోవాలనిసంకల్పం తో ముందుకు నడిస్తేనే మంచి ఫలితాలు వచ్చి పాఠశాల అభివృద్ధి చెందుతుంది.

## వరలక్ష్మి వ్రతం సందర్భంగా పలు పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే







**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) ఆగష్టు 8**

వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం పలు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కావలి గ్రామ దేవత కలుగోళ శంభావి అమ్మవారి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో జరుగు తున్న సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలను ఆయన తిలకించారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. కావలి రూరల్ మండలం రాజువారి చింతలపాలెం లోని శ్రీశ్రీశ్రీ విజయదుర్గ ఆస్థానపీఠంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన వృద్ధాశ్రమానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. వృద్ధాశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఆస్థాన పీఠ వ్యవస్థాపకులు బ్రహ్మయ్య స్వామిని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఆస్థాన పీఠంలోని అమ్మవారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. రాజువారి చింతలపాలెం కు చెందిన చేజర్ల కోటిలింగం - వెంకట శేషమ్మ దంపతుల కుమార్తె అపర్ణ నలుగు కార్యక్రమం రాజువారి చింతలపాలెంలోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. రాజువారి చింతలపాలెం కు చెందిన పంకు తాతయ్య కుమారుడు మణిదీప్ ఇటీవల ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం వారి నివాసానికి చేరుకొని మణిదీప్ ను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కావలి రూరల్ మండలం రుద్రకోటలో భూలక్ష్మి, శ్రీలక్ష్మి నాభి శిల (బొడ్రాయి) ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దేవుని ఆశీస్సులతో గ్రామం చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శంకర తీర్థం, అపర కర్మ క్రతు, భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) ఆగష్టు 8**

కావలి పట్టణంలోని పాత శివాలయం వద్ద నూతనంగా నిర్మించిన శివ శంకర తీర్థం మరియు అపర కర్మ క్రతు భవనాన్ని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అద్దె ఇళ్లలో ఉండే వ్యక్తులు చనిపోయినప్పుడు వారి మృతదేహాన్ని ఆ ఇంటి యజమాని ఆ ఇంటి వద్ద ఉంచడానికి లేకుండా చేసేవారని, వారికి సరైన ఒక వేదిక లేక పడుతున్న ఇబ్బందులు కూడా తాను గుర్తించి ఒక భవనాన్ని నిర్మిస్తానని ఎన్నికల ముందు హామీ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. తాను తలచిన కార్యం శివుని ఆజ్ఞతో ఎంతో మంది దాతల సహకారంతో ఈరోజు ఒక పెద్ద భవనం ఏర్పడటం జరిగిందని తెలిపారు.



మృతదేహాన్ని ఉంచుకోవడం, కర్మ క్రతువులు నిర్వహించుకోవడం వంటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోయాయని అన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి సహకరించిన దాతలందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఇలాంటి మంచి కార్యక్రమాలు ముున్ముందు మరెన్నో నిర్వహించి కావలి ప్రజలకు మేలు చేకూర్చాలని, ఇలాంటి కార్యక్రమాలకు తగిన సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. దాతలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు.

## అతి తక్కువ సమయంలో బ్యాంక్ సేవలను వినియోగదారులు ఉపయోగించుకోవాలని ర్యాలీ ద్వారా అవగాహన కల్పించిన స్టేట్ బ్యాంక్ సిబ్బంది




**శ్రీకాళహస్తి పెన్ పవర్, ఆగస్టు 8 :**

స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శ్రీకాళహస్తి లోని 5 శాఖలకు చెందిన సిబ్బంది ఈరోజు సాయంత్రం వ్యాపారస్తులకు ఋణ మేళా ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు శ్రీకాళహస్తి లోని పురవీధులలో ప్రచారం నిర్వహిస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకలైనటువంటి ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధాన మంత్రి ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ పథకాల ను మరియు ముఖ్యంగా ఎస్బీఐ కొత్తగా ప్రవేశపెట్టిన బి ఆర్ ఇ (బిజినెస్ రూల్ ఇంజిన్)పథకం గురించి వివరిస్తూ, ఈ పథకంలో వ్యాపారస్తుల యొక్క జి ఎస్ టి మరియు ఐ టి రిటర్న్ అనుసరించి కంప్యూటర్ ద్వారా ఒకే ఒక్క గంట వ్యవధిలో ఋణం మంజూరు చేయబడుతుంది. ఇందుకు 2 కోట్ల ఋణం వరకు ఎటువంటి ఆస్తి తనఖా పెట్ట నక్కర లేదు. వ్యాపారస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ శ్రీ ఫణి కుమార్ మరియు ఏడీబీ శాఖ చీఫ్ మేనేజర్ శ్రీ మోహన్ రాజు గారు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ శ్రీకాళహస్తి అన్ని శాఖల ఉద్యోగులు మరియు దేవస్థానం, స్కిట్, కోవనూరు శాఖల మేనేజర్స్ పాల్గొనటం జరిగింది.

## రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ సారథ్యంలో జిల్లా పర్యటనను విజయవంతం చేయండి- బిజెపి మండలాధ్యక్షులు

**పెళ్ళకూరు, పెన్ పవర్, ఆగష్టు 8**

తిరుపతి జిల్లా పెళ్ళకూరు మండలం. భారతీయ జనతా పార్టీ పెళ్ళకూరు మండలాధ్యక్షులు కలిచేటి నరసింహులు మరియు మాజీ పెళ్ళకూరు మండలం అధ్యక్షులు గోగు తొట్టు మురళి ఆధ్వర్యంలో ఇంచార్జ్ భారతీయ జనతా పార్టీ యువమోర్చా డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ అరని కిషన్ రెడ్డి సమక్షంలో కార్యకర్తల సమావేశం జరిగింది. కావున పెళ్ళకూరు మండలం తాల్వాయిపాడు గ్రామంలో పార్టీ ఆఫీసు భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీ, శక్తి కేంద్రాల కమిటీలు, వివిధ మోర్చాల కమిటీలు, మండల కమిటీలు, మండల ఇన్చార్జిలు, మరియు జిల్లా ,రాష్ట్రస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి పెళ్లకూరు మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు తెలియజేశారు.

